# తనకల్లు మండలంలో శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్ ప్రారంభోత్సవం

**వృద్ధులకు రోగులకు నాణ్యమైన సేవలు అందిస్తాం : కోఆర్డినేటర్ రవిచంద్ర**



**తనకల్లు ఫిబ్రవరి 6 డ్రీమ్ టైమ్స్ న్యూస్.**
ప్రస్తుతం సమాజంలో వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి విశ్రాంతి అవసరమైన వారికి అత్యుత్తమ సంరక్షణ అందించే లక్ష్యంతో" శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్" తనకల్లు మండలంలో నూతనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు ఇడగొట్టు రవిచంద్ర మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో కుటుంబ సభ్యులు పనుల ఒత్తిడి కారణంగా ఇంట్లోని వారిని సరైన విధంగా చూసుకోలేకపోతున్నారని, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన వారిని చూసుకోవడానికి, ఆసుపత్రులలో తీవ్రమైన ఆపరేషన్లు జరిగి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన వారిని చూసుకోవడానికి, క్యాన్సర్, కిడ్నీ సమస్యలు పక్షవాతం లాంటి రోగులను చూసుకోవడానికి ,వారి పనులు వారు చేసుకోలేకుండా ఉంటూ ఇంకొకరి మీద ఆధారపడిన వృద్ధులను చూసుకోవడానికి, ఇంటి వాతావరణంలోనే, కుటుంబ సభ్యుల మధ్యలోనే,అలాంటి వారికి "శ్రీ సేవ హోమ్ కేర్" ఒక వరంగా మారుతుందని తెలిపారు. అనుభవజ్ఞులైన, నర్సింగ్ చేసిన సిబ్బందిచే రోగులకు రోజువారి అవసరాల (స్నానం, భోజనం, మందులు) కోసం,వృద్ధులకు తోడుగా ఉంటూ వారి ఆరోగ్య సంరక్షణ, ఇంట్లోనే ఫిజియోథెరపీ సేవలు, ఆపరేషన్లు చేయించుకుని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన వారికి డాక్టర్లు సూచించిన విధంగా, డాక్టర్ల సలహాలు మేరకే ఇంజక్షన్లు, సెలైన్ ఎక్కించడం, గాయాలకు డ్రెస్సింగ్ చేయడం లాంటివి శిక్షణ పొందిన, నమ్మకమైన సిబ్బందితో అతి తక్కువ ఫీజుతో 24/7 సేవలు "శ్రీ సేవ హోమ్ కేర్ సర్వీస్ " ద్వారా అందించబడతాయని తెలిపారు.

# రైల్వే కోడూరు తాలూకా ఏపీ జి ఈ ఏ ప్రెసిడెంట్ గా ఎస్ ఇస్మాయిల్ ఎన్నిక.



**రైల్వే కోడూరు ,ఫిబ్రవరి 6 డ్రీమ్స్ టైమ్స్**
రైల్వే కోడూరు పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం ఎన్ లక్ష్మీపతి, మధుసూదన్ రెడ్డి, కిరణ్ కుమార్ , ఎన్నికల అధికారులుగా వీరి ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో రైల్వే కోడూరు తాలూకా అధ్యక్షుడుగా ఎస్ ఇస్మాయిల్ ప్రెసిడెంట్ గాను గల్లా వెంకటరమణను కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా బాలకృష్ణ రాజు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ గా ఎస్ శేఖర్ ,మహేష్ ,ఎస్ చంద్రకళ ,కిరణ్ కుమార్, భాస్కర్ ను ,ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు తాలూకాలోని అన్ని డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులు కు ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన మేము అండగా ఉంటామని ఏ సమస్యనైనా మా దృష్టికి తీసుకువస్తే వారికి తగిన న్యాయం చేసే వరకు వారికి వెన్నంటి ఉంటామని తెలిపారు. ఏకగ్రీవం ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# 10వ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించాలి




**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
ఆళ్లగడ్డలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి గోపాల్, ఎంపీడీవో నూర్జహాన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ను పరిశీలించారు. 10వ తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు. విద్యార్థులకు అవసరమైన బోధన, మార్గనిర్దేశం అందించాలని తెలిపారు.

# దేవలాపురం చేరుకున్న పార్వేట ఉత్సవ పల్లకి



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని దేవలాపురంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ పల్లకి శుక్రవారం చేరుకుంది. గ్రామ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని మేళతాళాలతో స్వాగతం పలికారు. మొదటి తెలుపు గ్రామ చావిడి తెలుపు దగ్గరికి చేరుకోవడంతో ప్రజలు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా చౌడేశ్వరి దేవి పల్లకి సేవ మహోత్సవం



**బనగానపల్లె,**
**ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు . శుక్రవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవి దేవస్థానంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి ల ఆధ్వర్యంలో పల్లకి సేవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు .భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు

# దళితులపై దాడులు అరికట్టాలి....!!

**-ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తున్న టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు**



**పత్తికొండ ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో చర్చించారు.శుక్రవారం జిల్లాలోని ఎమ్మిగనూరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రావడంతో పత్తికొండ నుండి తరలివెల్లి దళితులపై జరుగుతున్న దాడులలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండ డివిజన్ ప్రాంతంలో గడచిన సంవత్సర కాలవ్యవధిలోని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులను అతి దారుణంగా చంపడం బాధాకరమని ఇలాంటివి రాష్ట్రంలో గాని జిల్లాలో కానీ మరల పునరావతం కాకుండా అధికారులకు ఆదేశాలు జార్చేసి దళితులపై దాడులు చేసిన వారు ఎంతటి వారినైనా శిక్షపడేలా చూడాలని ముఖ్యమంత్రికి వివరించారు

# సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం



**బనగానపల్లె , ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
సమిష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దామని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు .శుక్రవారం మండలంలోని పలుకూరు గ్రామం అంగన్వాడి కేంద్రంలో శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో గొర్లగుట్ట బుగ్గ రామేశ్వర స్వామి భక్తమండలి సహకారంతో గర్భిణీ స్త్రీలకు బహుమతులు అందజేశారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ సమిష్టి కృషితో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. చిన్న వయస్సులో వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. చిన్న వయస్సు లో వివాహాల వల్ల కలుగు నష్టాలు, లింగ వివక్ష వలన కలుగు నష్టాలు వివరించారు .పలుకురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ ఎన్ బేబీ కుమారి మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. చిన్నపిల్లల తల్లుల జాగ్రత్తలు వివరించారు. అనంతరం ఆరోగ్య సూత్రాలు పాటించిన గర్భవతులకు బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పి హెచ్ ఎన్ బేబీ కుమారి ,ఎం పి హెచ్ ఓ నాగమణి , అంగన్వాడి టీచర్లు రమణమ్మ, కమలమ్మ ,స్రవంతి, శ్రీదేవి, ఆదిలక్ష్మి ,శాంతకుమారి, సుబ్బలక్ష్మమ్మ, గర్భిణీ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు

# అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించిన జిల్లా సైన్స్ అధికారి సుందరరావు .



**రుద్రవరం. (డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
జిల్లా సైన్స్ అధికారి సుందరరావు రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏటీఎం విద్యార్థుల కార్యకలాపాలను పరిశీలించి, ల్యాబ్ నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టులు మరియు పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మరింత సృజనాత్మకంగా ముందుకు సాగాలని విద్యార్థులకి సూచించారు.ఈ సందర్శన ఏటీ ఎల్ విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికుల పక్షపాతి

**-టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అశోక్ కుమార్**



**పత్తికొండ ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్మికల పక్షపాతి అనేదానికి నిదర్శనం గత జగన్ పాలనలో కార్మిక సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసిన ఫలితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే కార్మికుల ఇచ్చిన హామీలను నెరవేర్చిన నెరవేర్చిన ఘనత చంద్రబాబుని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్ కుమార్ జిల్లా అధ్యక్షులు వై నరసింహులు అన్నారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అసంఘటిత రంగంలో ఉన్న భవన నిర్మాణ,ఇతర కార్మికులకు గతంలో అందించిన సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు అన్నారు.ప్రసూతికి రూ.20 వేలు,వివాహానికి రూ.40 వేలు,సహజ మరణానికి రూ.60 వేలు,అంత్యక్రియలకు రూ.20 వేల మేర ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు అన్నారు

# అధ్యక్షుడిగా ఇస్మాయిల్ భాష ఏకగ్రీవ ఎన్నిక



**రైల్వే కోడూరు ప్రతినిధి ఫిబ్రవరి 6 డ్రీమ్ టైమ్స్:**
శుక్రవారం ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( ఏ పి జి ఈ ఏ) రైల్వే కోడూరు తాలూకా అధ్యక్షుడిగా చిట్వేల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ భాషను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఇస్మాయిల్ భాష మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భజనతో కాకుండా బాధ్యతతో పనిచేసే సంఘమని పేర్కొన్నారు. రైల్వే కోడూరు తాలూకా పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను తాలూకా స్థాయిలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని, అవసరమైతే జిల్లా స్థాయి లేదా రాష్ట్ర స్థాయిలోనూ పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం సంఘం ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## మానవత్వం చాటుకున్న పశుసంవర్ధక సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్.

### 25 మంది చెంచు మహిళలకు చీరల పంపిణీ.



**రుద్రవరం(.డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
ఆయన మూగజీవాల పట్ల ఆప్యాయత కలిగి ఉండడమే కాకుండా ఎన్నో మూగజీవాలను తన హస్తవాసితో వైద్య సేవలు అందించి ప్రాణం పోశారు. మనుషుల పట్ల కూడా ఆదర అభిమానాలు తో పాటు మానవత్వం చూపుతూ 25 మంది చెంచు మహిళలకు చీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు గా పనిచేస్తున్న డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ రుద్రవరం మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో చెంచు మహిళలకు తన వంతు సహాయంగా తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం 25 మంది చెంచు మహిళలకుచీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ భార్య స్వరూపారాణి, తల్లి సరోజనమ్మ పాల్గొన్నారు.

## తెలుగు గంగ ప్రధాన కాలువకు గండి.

-పరిశీలించి తక్షణ చర్యలకు ఆదేశించిన టిజిపి చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి



**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
బండి ఆత్మకూరు మండల పరిధిలోని జిసి పాలెం సమీపంలో గల తెలుగుగంగ ,ప్రధాన కాలువకు గండి పడడంతో తెలుగు గంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి గండి పడిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. నీటి మట్టాన్ని తగ్గించి గండి పడిన ప్రాంతంలో సైడ్ వాల్ మరింత కోతకు గురి కాకుండా తక్షణ చర్యలు చేపట్టారు. ప్రధాన కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి గండిని పూడ్చివేయాలని తెలుగు గంగ ఉన్నతాధికారి శంకర్ రెడ్డిని ఆదేశించారు. ఎగువన దిగువన ఉన్న రైతన్నలు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా జెసిబి ప్రోక్లైన్ మిషన్లు క్రేన్లు సిద్ధం చేసి గండిని పూడ్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తెలుగు గంగ అధికారులు గండిని పూడ్చే ప్రయత్నంలో ఈపాటికి నిమగ్నమయ్యారని టిజిపి చైర్మన్ చెన్నారెడ్డి సంజీవ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# విద్యాంజలి 2.0పై మండలస్థాయి శిక్షణ

**రైల్వే కోడూరు ప్రతినిధి ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధికి సమాజంలోని దాతల భాగస్వామ్యంతో అమలుచేస్తున్న విద్యాంజలి 2.0 కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని మండల విద్యాశాఖ అధికారులు ఖాజా మొహిద్దీన్, ఈశ్వరయ్య తెలిపారు. మండలస్థాయి ఒకరోజు విద్యాంజలి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు నిర్వహించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ వీరాంజనేయులు, నారాయణ రెడ్డి, ఆహ్మద్ బాషా మాట్లాడుతూ...



విద్యాంజలి పోర్టల్ ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులను నమోదు చేస్తే దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాటి కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛంద సేవా భావంతో సాగుతుందని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయుడు కామటం వెంకటేశ్వర్లు పేద విద్యార్థులకు అందించిన సేవలను, చిట్వేల్ హెల్ప్ లైన్ ద్వారా విద్య, వైద్యం, సామాజిక సేవల కోసం చేపట్టిన కార్యక్రమాలను నిర్వాహకులు ఇంతియాజ్ అహ్మద్ వివరించారు. ఇప్పటివరకు మండలంలో సుమారు రూ.30 లక్షలకు పైగా సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్ఎంటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్నవారికి మధ్యాహ్న భోజనం, స్నాక్స్ ఏర్పాటు చేశారు.

## కరస్పాండెంట్ ఇంట్లో పని మనుషులుగా హెచ్ఎం ఎం

# స్కూల్ విద్యార్థులు, ఘర్షణ పడ్డ తల్లిదండ్రులు.

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
రైల్వే కోడూరు పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర ఉన్న హెచ్ఎం ఎం పాఠశాలలో గ కరస్పాండెంట్ పై విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఘర్షణ పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎంఎం స్కూల్ కరస్పాండెంట్ విద్యార్థినీ విద్యార్థుల దగ్గర ఇంటి పనులు చేయిస్తూ పనిచేయకపోతే అసభ్యకరంగాను, దుర్భాష లాడుతూ పిల్లలను అనరాని మాటలు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే కోడూరు చరిత్రలో హెచ్ఎంఎంపాఠశాలలో ఎంతోమంది విద్యనభ్యసించి మంచి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు చేస్తున్నారని అటువంటి పాఠశాలలో తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉపాధి వస్తుందని తల్లిదండ్రులు ఆశలను కరస్పాండెంట్ నీరుగారుస్తూ పిల్లల దగ్గరఇంటి పనులు చేపిస్తున్నాడని విద్యార్థులు భయపడి కొన్ని విషయాలు తల్లిదండ్రులకు చెప్పడం లేదని చెప్పితే అల్లరి పాలు అవుతామని మనోవేదన గురవుతున్నారనిఇటువంటి వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకొని రహస్యంగా విచారించి శిక్షించాలని వారు తెలిపారు. తల్లిదండ్రులు ఘర్షణకు దిగారు. పాఠశాలలో చదివే విద్యార్థిని



విద్యార్థులు మధ్యతరగతి కుటుంబానికి చెందిన అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారని తెలిపారు. దీని ఆసరాగా చూసుకొని విద్యార్థులచే చెప్పరాని పనులు చేపిస్తూ, విద్యార్థుల దగ్గర ప్రతిరోజు కొంతమంది దగ్గర ఇంటి పనులు చేపిస్తూ ఒక విద్యార్థి పని సరిగా చేయలేదని నేపముతో కొట్టడంతో ఆ విద్యార్థి మతితప్పి పడిపోవడంతో తోటి విద్యార్థులు రైల్వే కోడూరు పట్టణంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు ప్రథమ చికిత్స చేస్తున్నారు. విద్యార్థులను పట్ల అసహ్యంగా ప్రవర్తించడం ఆయన గురించి చెప్పాలంటే విద్యార్థులు భయముతో వణికిపోతున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సక్రమంగా అమలు చేయక బియ్యాన్ని కూడా అమ్ముకున్నారని పాఠశాలలో చాలా రోజుల నుండి ఆయన చెప్పిందే వేదం ఆయన చేసేదే ఘనకార్యం ఎవరు కూడా విమర్శించడానికి లేదు. నియంతల ఉద్యోగస్తులను ఆడవారిని చూడకుండా కామెంట్ చేయడం లక్షల దండుకొని వారికి కావలసిన వారికే ఉద్యోగాలు కట్టబెట్టిన ఘనత దీనికి దక్కుతుందన్నారు. విద్యాశాఖ అధికారులు కొంతమంది ఆయనకు లోబరుచుకొని ఆమ్యాలు సమర్పించడంతో ఈ పాఠశాలలో జరిగే ఉద్యోగ నియామకాల మొదలుకొని అవినీతి నుంచి మధ్యాహ్న భోజనం అన్ని అన్నింటిలోనూ అవినీతి తాండవిస్తుందన్నారు . కావున విద్యాశాఖ అధికారులు హెచ్ ఎం ఎం ఉన్నత పాఠశాలలో సందర్శించి ఆయన కాలంలో కొత్తగా నియమించిన ఉద్యోగాలు, విద్యార్థులను పడుతున్న ఇబ్బందులను విద్యార్థులందరిని రహస్యంగా విచారించి అతనిపై చర్య తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కు కూడా
వినతిపత్రం పంపామని తెలిపారు .

# ఈ నెల18న షర్మిల రాక

-వై. ఎస్ షర్మిల చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయండి.
-ఏఐసీసీ సభ్యులు ఉ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్.
-నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి.



**శిరివెళ్ళ. (డ్రీమ్ టైమ్స్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు, వైఎస్ షర్మిలా రెడ్డి ఈ నెల 18-02-2026 తేదీన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని కోరుచూ నంద్యాల జిల్లా కానాలపల్లె గ్రామము మరియు శిరివెళ్ళ మండలంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని ఏఐసీసీ సభ్యులు జెంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ ,నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తూ మహాత్మా గాంధీ అవమానపరిస్తూ,పేదల పని హక్కునుకాలరాస్తూ జీవించే హక్కును హరించి వేస్తుందని వారు విమర్శించారు. ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పేరిట అన్ని నియోజకవర్గాలలో పర్యటన చేస్తుందని, కావున ఈ పర్యటనను నంద్యాల జిల్లాలో లోని కాంగ్రెస్ నాయకులు, కోఆర్డినేటర్లు, అభిమానులు, కార్యకర్తలు,వివిధ అనుబంధ విభాగాల చైర్మన్లు,హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.ఈ కార్యక్రమం లో నంద్యాల ఇంచార్జ్ చాకలి పుల్లయ్య, బనగానపల్లె ఇంచార్జ్ బాలు యాదవ్, పీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చింతల మోహన్ రావు, నంద్యాల టౌన్ అధ్యక్షులు చింతల పుల్లయ్య, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి సుమిత్ర,కాంగ్రెస్ పార్టీ నాయకులు శిరివెళ్ల డాక్టర్ మందుల రామకృష్ణ,వై.సంజీవ కుమార్,సేవాదళ్ మస్తాన్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, ఫిబ్రవరి 6 (డ్రీమ్ టైమ్స్)**
పట్టణంలోని పెండేకంటి నగర్ లో నివాసం ఉంటున్న కైప మాజీ సర్పంచ్ సాదుల చంద్రకళావతమ్మను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. శుక్రవారం పట్టణంలోని ఈద్గానగర్,పెండేకంటి నగర్ కాలనీ లకు చెందిన జురుగు గంగాధర్ రెడ్డి, కైప మాజీ సర్పంచ్ సాదుల చంద్ర కళావతమ్మ లను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి , వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి లు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాదుల మురళీమోహన్ రెడ్డి, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



